అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 14 ఏప్రిల్ 2023 పేజీలు : 04

17న సిఎం జగన్ నార్పలకు రాక

- భారీ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 17వతేదీన అనంతపురం జిల్లా నార్పలకు వస్తున్నారు. జగనన్న వసతిదీవెన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిఎం రానున్నారు. నారా లోకేష్ పాదయాత్ర జిల్లాలో ముగిసిన నేపథ్యంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు వస్తే ఏమి మాట్లాడతారో అన్నది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సిఎం పర్యటన అధికారికంగా ఖరారైంది. వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 17న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉదయం 8.30గంటలకు బయలుదేరి 8.50 గంటలకు సిఎం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 9 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి బయలుదేరుతారు. ఉదయం 10 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి హెలికాప్టర్‌లో అనంతపురం జిల్లా నార్పలలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 10.20 నుండి 10.30 గంటల వరకు అక్కడే ప్రజాప్రతినిధులను కలుసుకుంటారు. ఆ తరువాత నార్పల క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసే సభకు కారులో బయలుదేరుతారు. ఉదయం 11 నుండి 12.30 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12.45 గంటలకు నార్పలలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని కొంతసేపు ప్రజాప్రతినిధులతో మాట్లాడుతారు. మధ్యాహ్నం 1.10 గంటలకు హెలికాప్టర్‌లో నార్పల నుండి పుట్టపర్తికి వెళ్లి అక్కడినుండి ప్రత్యేక విమానంలో గన్నవరం వెళతారు. మధ్యాహ్నం 2.50 గంటలకు సిఎం తన నివాసానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నేతృత్వంలో అధికారయంత్రాంగం సిఎం సభ విజయవంతానికి భారీ సన్నాలుచేస్తోంది. సిఎం సభ విజయవంతానికి గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు.

అనంతపురం ప్రేమని వరంగా పొందాను

- మీ అభిమానానికి కృతజ్ఞతలు - జిల్లాలో ప్రజల బాధలు విన్నాను.. సమస్యలు చూశాను..
- పరిష్కార బాధ్యత నేనే తీసుకుంటాను. - హంద్రీనీవా పూర్తి చేసి ఆయకట్టు భూములకు నీళ్లు ఇస్తాను.
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బహిరంగ లేఖ

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో ఉమ్మడి అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ బహిరంగ లేఖ గురువారం రాశారు. లేఖ వివరాలు ఇలా ఉన్నాయి.

యువగళం పాదయాత్రలో అనంతపురం జిల్లాలో నేను ప్రవేశించేసరికి ఓ వైపు ఎండలు మండి పోతున్నాయి. వగగాలుల తీవ్రత పెరిగింది. ఇవేవీ నాపై అభిమానాన్ని కురిపించే జనానికి అడ్డంకి కాలేదు. ప్రజాభిమానమే బలమై. జనమే దళమై, తెలుగుదేశం నేతలే సారథులై, కార్యకర్తలే వారథులై నా పాదయాత్రని విజయవంతం చేశారు. అనంతపురం జిల్లా ప్రేమని వరంగా అందించిన ప్రజలు, తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మీడియా మిత్రులు, వాలెంటీర్లు అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జిల్లా ప్రజల కష్టాలు తెలుసుకున్నాను. సమస్యలు పరిశీలించాను. టిడిపి ఆరంభించిన ప్రాజెక్టులు అర్థంతరంగా ఆపేసి వైకాపా సర్కారు జిల్లాకి చేసిన అన్యాయం చూసి ఎంతో బాధపడ్డాను. రాయలసీమని పట్టిపీడిస్తున్న కరువును శాశ్వతంగా పారద్రోలాలని మహనీయుడు నందమూరి తారక రామారావు ఆలోచనల్లోంచి పుట్టుకొచ్చిన హంద్రీనీవా సులజ స్రవంతి పనులను చంద్రబాబునాయుడు పరుగులు పెట్టించారు. తొలి దశ కాలువ పనులను పూర్తి చేయడంతోపాటు మల్యాల నుంచ జీడిపల్లి దాకా ప్రధాన కాలువను వెడల్పు చేయడానికి వెయ్యి కోట్ల నిదులిచ్చి 70 శాతం పనులను పూర్తి చేయించారు. ఈ జిల్లా మనవడినని హంద్రీనీవా కాలువను రెండు దశల్లో పదివేల క్యూసెక్కులకు విస్తరిస్తామని మాయ హామీలిచ్చారు. విస్తరణ మాట విస్మరించి సాగుతున్న పనులను నిలిపివేశారు. నాలుగేళ్లలో హంత్రీనీవా పథకాలు నిర్లక్ష్యం చేసి అనంతపురం జిల్లాకు తీరని ద్రోహం చేశారు జగన్‌రెడ్డి. తెలుగుదేశం ప్రభుత్వం కొలువుతీరగానే హంద్రీనీవా విస్తరణ పనులను కొనసాగించడంతోపాటు ఆయకట్టుకు నీళ్లిచ్చే బాధ్యతను నేను తీసుకుంటాను. అనంతపురం జిల్లాలోనే అత్యంత వెనుకబడిన రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు సాగు, తాగునీటిని అందించే జీడిపల్లి-భైరవానితిప్ప ప్రాజెక్టుకి చంద్రబాబు ప్రభుత్వం రూ.967 కోట్లు మంజూరు చేసి పనులను ప్రారంభించింది. సీఎం అయ్యాక జగన్‌రెడ్డి ఈ ప్రాజెక్టుని మూలనపడేశారు. వైసీపీ పాలనలో అంతులేని నిర్లక్ష్యానికి గురైన భైరవానితిప్ప ప్రాజెక్టు కృష్ణా జలాల తరలింపు పథకాన్ని పూర్తి చేసి ప్రజలు, రైతులను ఆదుకుంటామని హామీ ఇస్తున్నాను. ఉరవకొండ నియోజకవర్గంలో 50వేల ఎకరాలకు నీళ్లిచ్చే బిందు సేద్యం పథకాన్ని వైసీపీ సర్కారు నిలిపేసింది. మేము అధికారంలోకి రాగానే దాన్ని మళ్లీ ఆరంభిస్తాం. అనంతపురం జిల్లాకు జీవనాధారమైన తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. దీని వల్ల నికర జలాల కేటాయింపులు ఉన్న హెచ్ఎల్‌సికి కోటా నీరు సక్రమంగా రావడం లేదు. టీడీపీ సర్కారు రాగానే ఈ పనులను పూర్తి చేస్తాం. హెచ్ఎల్‌సీ నీటి సక్రమ వినియోగానికి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలంలో ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నిర్మించాలని గతంలో టిడిపి ప్రభుత్వం సిద్ధం చేసిన డిపిఆర్‌ని జగన్‌రెడ్డి సీఎం కాగానే పక్కన పడేశారు. తెలుగుదేశం అధికారం చేపట్టాక ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మిస్తాం. మడకశిర బ్రాంచ్ కెనాల్, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందిస్తాం. నాటి టిడిపి ప్రభుత్వం కృషితో వచ్చిన కియా కరువు నేలలో కార్లతోపాటు ఉద్యోగాల పంట పండిస్తోంది. కియా రాకతో మారిన ఈ ప్రాంత ముఖచిత్రం చూసి, ఉప్పొంగిపోయాను. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు,

మిగతా 4లో....

టిడిపి క్యాడర్‌లో ఉత్సాహాన్ని ఇచ్చిన నారా లోకేష్ పర్యటన

- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన
- 23 రోజులు, 303 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర
- పాదయాత్రలో లోకేష్ దృష్టిలో పడేందుకు నేతలు ఆగచాట్లు
- పాదయాత్రకు లక్షల్లో ఖర్చు చేసుకున్న నియోజకవర్గం టిడిపి నేతలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రకు మంచి స్పందన లభించింది. టిడిపి క్యాడర్‌లో జోష్ నింపింది. టిడిపి ద్వితీయ, జిల్లా స్థాయి నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 23 రోజుల పాటు యువగళం పాదయాత్ర కొనసాగింది. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పంలో యువనేత నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ వ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను, స్థానిక ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ పాదయాత్ర కొనసాగింది. ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 46వ రోజు అంటే మార్చి 18న నారా లోకేష్ పాదయాత్ర మొదలై 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 23 రోజుల పాటు 303 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. హిందూపురం, మడకశిర, కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గాలు మినహా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని అనంతపురం జిల్లాలో టిడిపి నేతలు సర్వశక్తులు ఒడ్డారు. రోజుకు దాదాపు 20 లక్షల రూపాయలు పాదయాత్రకు ఖర్చు చేసుకున్న టిడిపి నేతలు కూడా వున్నారు. టికెట్లు తమకే దక్కాలనే ఉద్దేశ్యంతో కొన్ని నియోజకవర్గాల్లో పోటీపడి లక్షలకు లక్షలు ఖర్చు చేసి చేయివాత పెట్టుకున్న టిడిపి నేతలు కూడా వున్నారు. ఈ నేపథ్యంలో యువగళం పాదయాత్రలో లోకేష్ దృష్టిలో పడేందుకు నియోజకవర్గాలకు చెందిన యువనాయకులు గట్టిగా ప్రయత్నించడం విశేషం. సీనియర్ టిడిపి నాయకులు కూడా లోకేష్ కనుసన్నల్లో వుండేందుకు పాదయాత్రలో కొందరు జోరుగా ప్రయత్నాలు చేయడం తరుచూ కలిసేందుకు, తరుచూ పాదయాత్రలో పాల్గొనేందుకు ప్రయత్నం చేయడం టిడిపిలో చర్చనీయాంశంగా మారింది. ఏది ఏమైనా యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చేపట్టిన పాదయాత్రతో టిడిపిలో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లు అయింది. ఇదిలా వుండగా నారా లోకేష్ పాదయాత్రలో ప్రతి వంద కిలోమీటర్లకు ఒక వరం ఇస్తూ ముందుకు సాగారు. కదిరి నియోజకవర్గం చిన్నయ్యగారిపల్లి వద్ద పాదయాత్ర 600 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆ ప్రాంతంలో టెంపుల్, టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పెనుకొండ నియోజకవర్గం గొట్టూరు వద్ద 700 కిలోమీటర్లు చేరిన సందర్భంగా గోరంట్ల, మడకశిర ప్రాంతాలకు హంద్రీనీవా నుండి తాగునీరు, సాగునీటి కోసం ఎత్తిపోతల పథకాన్ని అమలు చేస్తామని హామి ఇచ్చారు. శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మర్తాడు వద్ద 800 కిలోమీటర్లు పాదయాత్ర చేరిన సందర్భంగా టిడిపి అధికారంలోకి వస్తే చీనీ ప్రాసింగ్‌యూనిట్ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు.

ఇదిలా వుండగా గతంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు చేసిన పథకాల వద్ద ఒకవైపు సెల్ఫీ తీసుకున్నారు. పెనుకొండ సమీపంలోని కియా ఫ్యాక్టరీ వద్ద లోకేష్ సెల్ఫీ తీసుకుని తమ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఇది తీసుకొచ్చాము మీరేమి చేశారని సవాల్ విసిరారు. ఇదేవిధంగా ధర్మవరం, తాడిప త్రి ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా తరలించి ఎమ్మెల్యేలు కోట్లు సంపాదిస్తున్నారని ఇసుక టిప్పర్ల వద్ద, ఇసుక తవ్వకాల వద్ద నారా లోకేష్ సెల్ఫీ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర సందర్భంగా నియోజకవర్గాల వారిగా వివిధ సామాజికవర్గాల వారిని కలుసుకుంటూ కుప్పలు తెప్పలుగా హామీలు ఇస్తున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అమలు చేసిన పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను కొనసాగిస్తామని నారా లోకేష్ చెబుతూ రావడం గమనించతగ్గ విషయం.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలి

- అధికారులు విధుల్లో నిమగ్నం కావాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమి అధికారులకు సూచించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా ఎస్‌పి కె.శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ఈ నెల 17వతేదీన శింగనమల నియోజకవర్గంలోని నార్పల మండల కేంద్రంలో జగనన్న వసతిదీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. చాలా కాలం తరువాత జిల్లాకు ముఖ్యమంత్రి రానున్న దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వరకు ముఖ్యమంత్రి విచ్చేసే మార్గంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా తగినంత రోప్ పార్టీలను ఏర్పాటు చేసుకుని పక్కాగా బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎస్‌పికి సూచించారు. అదేవిధంగా పార్కింగ్, భోజన సదుపాయం ఏర్పాట్లు చేసిన ప్రదేశాల్లో మరియు సభాస్థలి వద్ద ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు సిబ్బందిని కేటాయించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమన్వయం చేసుకోవాలని అనంతపురం ఆర్డీఒ మధుసూదన్‌కు సూచించారు. అలాగే విఐపిలు, అధికారులు, వాహనాల పాసుల జారీ విషయంలో సభాస్థలి మరియు హెలిప్యాడ్ వద్ద సీటింగ్ కెపాసిటీ ననుసరించి పాసులు జారీ చేయాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వరకు బ్యారికేడింగ్ చేయాలని ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డిని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే మార్గంలో బిటి రోడ్డును ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద విఐపిలు వేచి వుండే ప్రాంతంతో పాటు కాన్వాయ్ వాహనాల్లో కూడా తాగునీరు, స్నాక్స్ ఏర్పాటు చేసుకోవాలని హెలిప్యాడ్ ఇన్‌చార్జ్ కళా ్యణదుర్గం ఆర్డీఒ నిశాంత్‌రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. హెలికాప్టర్ సిబ్బందికి వాహనాలు మరియు అతిథ్య ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండ్‌ంట్ కుమరేషన్‌కు సూచించారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వేదిక వద్ద వరకు అగ్నిమాపక నియంత్రణ యంత్రాలను ఏర్పాటు చేసుకుని తగినంత సిబ్బందితో రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డికి కలెక్టర్ సూచించారు. మంచి కండీషన్ కలిగిన వాహనాలను కాన్వాయ్‌లో వుండేలా చూడాలని డిటిసి శివరామప్రసాద్‌కు సూచించారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వద్దకు ముఖ్యమంత్రి వచ్చే మార్గంలో తగినంత సిబ్బందితో శానిటేషన్ చేపట్టాలని అనంతపురం ఆర్‌డిఎంఎ వివిఎస్ మూర్తి మరియు డిపిఒ ప్రభాకర్‌రావులకు సూచించారు. పార్కింగ్ ప్రదేశాలు, సభాస్థలి వద్ద తగినన్ని టాయిలెట్లు, డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి విచ్చేసే కళాశాల, డిగ్రీ కళాశాల విద్యార్థులు, లబ్దిదారులు, తదితరులకు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసి ఆర్ఎం సుమంత్, డిటిసిలకు సూచించారు. వివిధ సంక్షేమశాఖల అధికారులు

మిగతా 4లో....

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అసలు దోషులు బయటికి వస్తారు

- మెగా పీపుల్స్ సర్వేకు స్పందన అనూహ్యం - మా నమ్మకం నువ్వే అంటున్న ప్రజానీకం
- ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారులు చల్లా మధుసూధన్‌రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చల్లా మధుసూధన్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

గత టీడీపీ పాలనలో జరిగిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అసలు దోషులు బయటికి వస్తారని, ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారులు, జేసిఎస్ కోఆర్డినేటర్ చల్లా మ ధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకు వెళ్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి నిష్పక్ష పాతంగా ప్రతి ఇంటి వద్ద స్పందన తెలుసుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలు, 15వేల సచివాలయాల ద్వారా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో చేపట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల మంది కార్యకర్తలు కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారన్నారు. దేశంలో అధికారంలో ఉన్న పార్టీ నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సంక్షేమపథకాల గురించి అడిగిన చరిత్ర లేదన్నారు. దేశంలో ఏ పార్టీ చేయలేని సాహసోపేత మైన కార్యక్రమం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్రంలో 1.65 కోట్ల కుటుంబాలు ఉండగా ఇప్పటికే దాదాపు 50 లక్షల కుటుంబాలను నేరుగా కలిసి వారి అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో దాదాపు 40 లక్షల మంది తమ అభిప్రాయాన్ని తెలియజేశారన్నారు. దాదాపు 90 లక్షల కుటుంబాల నుంచి స్పందన వస్తుందని బావిస్తున్నామన్నారు. ఈ నెల 7న ప్రారంభించిన కార్యక్రమం 20వ తేదిలోపు ముగుస్తుందని కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని పార్టీలకు అతీతంగా కలిసి ప్రభుత్వ పనితీరుపై వారి స్పందనను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. జగనన్న మా భవిష్యత్తు అన్నది మెగా పీపుల్స్ సర్వే లాంటిదని ఆయన పేర్కొన్నారు. ప్రజా బ్యాలెట్‌లో ఐదు ప్రశ్నలకు ప్రజల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకుంటున్నామని, ప్రజా అభిప్రాయాన్ని పారదర్శకంగా నమోదు చేసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ రూ.250 కోట్ల స్కామ్ జరిగిందని, ఇప్పటికే ఇందులో ప్రమేయం ఉన్న అధికారులను అరెస్టు చేశారన్నారు. నాటి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుని కార్యక్రమాన్ని చేపట్టారని, ఈ స్కామ్‌లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నాటి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయ నేతల భాగస్వామ్యంతోనే ఈ స్కామ్ జరిగిందని భావిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నారా లోకేష్ పాదయాత్రలో ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్‌లను అవగాహన లేకుండా చప ట్ల కోసం మాట్లాడుతున్నాడే తప్పా వాస్తవాలు మాట్లాడటం లేదన్నారు. నారా లోకేష్ పాదయాత్రను ప్రజలే పట్టించుకోవడం లేదని ఇక మేమెందుకు పట్టించుకుంటామని ఆయన ఆరోపించారు. విలేకర్ల సమావేశంలో వైసీపీ నగరాధ్యక్షులు చితంఆ సోమశేఖర్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతకుంట మధు, బోయ లక్ష్మన్న, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పక పాటించాలి

-జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:

రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఎన్నికల కమీషన్ యొక్క ఆదేశాలను తూ.చ.తప్పకుండా పాటించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనవెలగపుడి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్ నందు శ్రీసత్యసాయి జిఆల్ల నుండి కలెక్టర్ అరుణ్‌బాబు, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ విఎంలు, వివిప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్ర పరచుటకు గోడౌన్‌లు పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాల మేరకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. క్లైయిమ్‌స పెండింగ్ ఫారం 6,7,8 ఎన్నికల కమీషన్ రూల్స్ ప్రకారం పాటించి సమగ్ర విచారణజరిపి క్లైయిమ్స్‌లోపరిష్కరించాలని తెలిపారు. బిఎల్ఓలు గతంలో ప్రొఫార్మ తప్పులు లేకుండా నమోదు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ భౌతికంగా తనిఖీ చేయాలని, తహశీల్దార్‌లకు సంబంధిత బిఎల్ఓలకు రెవెన్యూ సిబ్బందికి తెలియజేవలసిన బాధ్యత మీపై ఉందని ఆర్‌డిఓలను ఆదేశించారు. బిఎల్ఓలు రిజిస్టర్ల నిర్వహణ, సమగ్రంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, మడకశిర నియోజకవర్గాల సమా ఎన్నికల అధికారులు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, చిన్నయ్య, ఆనంద్, మైనావుద్దీన్, సంబంధిత ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వే, స్టోన్ ప్లాంటేషన్ లక్ష్యాలను అధిగమించడం పట్ల హర్షం

శ్రీసత్యసాయి జిల్లాలో చేపట్టిన రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్ పనులలో లక్ష్యాలను అధిగమించడం పట్ల రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జి.సాయిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలతో రెండవ విడత రీసర్వే స్టోన్ ప్లాంటేషన్‌పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సత్యసాయి జిల్లా నుండి కలెక్టర్ అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సర్వే ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు రామకృష్ణయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు. ఫేజ్-2 క్రింద చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు

- ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బి.కె.పార్థసారథి

మాట్లాడుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బి.కె.పార్థసారథి

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి కాలవ నివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఈ సమావేశంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. రెండు జిల్లాల్లో దాదాపు 28 రోజులు యువగళం పాదయాత్ర చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఈ పాదయాత్రలో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా వేలాది మంది టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం సంతోషకరమన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రతో టీడీపీ శ్రేణులు నూతన ఉత్సాహం నెలకొందన్నారు. లోకేష్ పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టారని, వేలాది మంది కార్యకర్తలు నా రోజు నారా లోకేస్ వెంట నడవడం, ముఖ్యంగా యువత భాగస్వామ్యం సంతోషకరమన్నారు. ఈ పాదయాత్రలో యువనేత లోకేస్‌బాబు, వైకాపా ప్రభుత్వం అసమర్థపాలన పట్ల ముఖ్యంగా వైసిపి ఎమ్మెల్యేల అవినీతి అక్రమాల గురించి ఎండగట్టడం జరిగిందన్నారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల తమ సమస్యలను లోకే దృష్టికి తీసుకెళ్ల

ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
జిల్లాలో అక్రమంగా సేకరించి కర్ణాటక రాష్ట్రమునకు తరలిస్తున్న ఒక వాహనం బొలేరో నెం.కెఎ17-ఎఎ-428, 44 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టుకున్నారు. వీరిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎ న్‌ఫోర్స్ మెంట్ ఆఫీసర్ ఎస్పీ కె.ఈశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ ఈ డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో ఎం.రామారావు ఐఓపి, టి.రాజశేఖర్ ఎఇఇ, సిబ్బంది టి.సుబ్రహ్మణ్యం, సిఎస్‌డిటి, తహశీల్దారు కార్యాలయం, కళ్యాణదుర్గంలకు రాబడిన పక్కా సమాచారంతో గురువారం ఉదయం 6గంటలకు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంటౌన్‌లో రాయదుర్గం రోడ్‌లోని గాంధీ విగ్రహం దగ్గర తనిఖీ నిర్వహించి అక్రమ రవాణా చేయుచున్న 44 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంను, పై తెలిపిన వాహనమును సీజ్ చేశారు. ఎంఎం.అజిత్ (20), తండ్రి బసవరాజ్ కెఇబి సిర్కల్, జెసిఆర్ బడవనే, జగలూరు టౌన్, దావణగెం జిల్లా, కర్ణాటక రాష్ట్రమును డ్రైవర్‌గా అండ్ బియ్యం యజమానిగా తన తండ్రి అయిన బసవరాజ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్టు ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యానికి గురైనటువంటి వ్యక్తి కుటుంబానికి హెల్పింగ్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్టు తరపున ఆర్థిక సాయం అందించారు. వివరాల మేరకు.. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన అనారోగ్యానికి గురై గుండె ఆపరేషణ్ చేయించుకున్న నాయీబ్రాహ్మణ కులానికి చెందిన ఇటువంటి శీనాకు హెల్పింగ్ ఫర్ పూర్ పీపుల్స్ ట్రస్టు ఆధ్వర్యంలో 5వేలరూపాయలు ఆర్థిక సాయం అందించి వాళ్ల కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు సురేంద్ర, సభ్యులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాజేషకుమార్

ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 13 ప్రభాతవార్త, :
ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా రాయలప్పదొడ్డి గ్రామంలో డాక్టర్ రాజేషకుమార్ అధ్వర ంలో అంగన్‌వాడి కేంద్రలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన వైద్యం అందించి మందులు సూచించారు.అనంతరం 80 సంవత్సరాలు దాటిన వృద్ధుల ఇంటి వద్దకు వెళ్ళి బీపి,షుగర్ చెకప్‌లు నిర్వహించి అవసరమైన మందులు అందించారు.గర్భవతులకు ప్రత్యేకంగా టెస్టులు నిర్వహించి అవసరమైన మందులు అందించి గర్భవతులుగా వున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

శెట్టూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
పెరుగుపాళ్యం పంచాయితీలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం తీన్మార్ సర్పంచు పెరుగు తిమ్మరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం మా నమ్మకం నువ్వే జగనన్న లో భాగంగా గురువారం శెట్టూరు మండలం పెరుగుపాళ్యం పంచాఇయతీ బుడ్డయ్యదొడ్డి గ్రామంలో గురువారం మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ప్రతి ఇం టికీ వెళ్లి జగనన్న అందిసుత్న్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ గత ప్రభుత్వం పరిపాలన ఎలా ఉంది మన జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పరిపాలన ఎలా ఉంది అని తేడావివరిస్తూ ఈ ప్రభుత్వంలో మీరు లబ్ది పొందింటే మన జగనన్నను మంత్రి ఉషాశ్రీ చరణ్‌ను ఆశీర్వదించాలని కోరారు. ప్రజలు మాట్లాడుతూ.. 30 సంవత్సరాలు మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా ఉశమ్మ అక్కే మళ్లీ మాకు ఎమ్మెల్యే(మంత్రిగా) కావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వాలెంటీరు ్ల, గృహ సారథులు, ఎంపిటిసిలు, సచివాలయం కన్వీనర్లు, యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యస్థితి తెలుసుకోవడానికే మట్టి పరీక్షలు

-మండలస్థాయి శిక్షణా కార్యక్రమంలో అధికారులు

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
నేల ఆరోగ్యస్థితిని తెలుసుకోవడానికి మట్టి పరీక్షలు చేయించుకోవడం అవసరమని జిల్లా వనరుల కేంద్రం అధికారి శంకర్‌లాల్‌నాయక్, మండల వ్యవసాధి కారి శశికళ అన్నారు. మండల పరిధిలోని మోపిడి రైతు భరోసా కేంద్రంలో గురువారం మట్టి నమూనాల సేకరణ, పరీక్షలు అనే అంశంపై మండలస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి పరీక్షలవల్ల నేల ఆరోగ్యస్థితి తెలుసుకొని పోషకాల నిల్వలు, ఏఏ ఎరువు ఎంత మోతాదులో వేసుకోవచ్చు అని తెలియజేస్తుందన్నారు. ఏ నేలలు ఏ పంటలు పండించడానికి అనుకూలం అని కూడా తెలుస్తుందని వివరించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి మట్టి నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, 17 రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న శంకర్‌లాల్ నాయక్

బాధితులకు ఆర్థిక సాయం

విద్యుదాఘాదంతో కాలి బూడిదైన సామాగ్రిని పరిశీలిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
రాయదుర్గం పట్టణంలోని కుమ్మరగుండ్ల కాలనీలో విద్యుదాఘాధంతో మంగళవాం అర్ధరాత్రి పూరెగుడిసె దగ్ధమైన ఘటనలో వాల్మీకి నీలమ్మ, మల్లికార్జున దంపతులు నిరాశ్రయు లయ్యారు. ఈ సమాచా రం తెలుసుకున్న రాయదుర్గం నియోజ కవరన్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప గురువా రం ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి. సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి


ఆర్థిక సాయం అందిస్తున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి బృందం

చంద్రశేఖర్,సభ్యులు, మిత్రులతో కలసి ఘటనా స్థలంకు చేరుకుని వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యుల సహకారంతో బాధితులకు ఆర్థిక సహకారం అందించారు. అనంతరం పూర్తిగా దగ్ధమైన గృహంను సభ్యులతో కలసి పరిశీలించి నిరాశయులైన బాధి కుటుంబ సభ్యులకు రూ.17100లు ఆర్థిక సహాయం అందించి సంఘటన విషయం ఘటనా స్థలం నుండి చరవాణి ద్వారా రాయదుర్గం తహసిల్దారు మారుతీప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళి వివరించారు. అందుకు స్పందించిన తహసిత్దార్ బుధవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబంకు తక్షణ సమాయం కింద బియ్యం, కందిపప్పు, ఇతరత్రా వంట సరుకులు అందించడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుండి పక్కా గృహం, రూ.70వేల దాకా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తహశిల్దారు అధ్యక్షుల వారికి వివరించారు. నిరాశయులైన బాధిత కుటంబానికి ప్రభుత్వం వెంటనే వంట సామాగ్రి, జీవనోపాధి తదితర అవసరాలకు రూ.10లక్షలు మంజూరుచేసి ఆదుకోవాలని వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున అధ్యక్షులు,సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దలింగప్ప, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, పైతోట ముత్తయ్య, డిష్ తిప్పేస్వామి, నగేష్, కామయ్యగారి మహేష్, రైస్ తిమ్మప్ప, మారెప్ప, గిడ్డ రామంజి, మారెప్ప, మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్‌సన్, రఘునాయక్, పైగేరి హమాలి యూనియన్ నాయకులు గురుమాల్ శ్రీనివాసులు, వడ్డే చిన్న, గాజుల నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.

21వవార్డులో మా నమ్మకం నువ్వే జగన్

అభిప్రాయసేకరణ చేపడుతున్న కౌన్సిలర్

హిందూపురం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 21వవార్డు మోతుకపల్లిలో గురువారం ఆ వార్డు కౌన్సిలర్ మారుతి రెడ్డి మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయసేకరణ చేపట్టి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సువర్ణ, లక్ష్మినారాయణ, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ఏలంజి సర్పంచు తిమ్మక్క మృతి

- శోకసముద్రంలో గ్రామస్తులు

ఏలంజి సర్పంచు వడ్డేతిమ్మక్క

బొమ్మనహాళ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఏలంగి గ్రామ సర్పంచు తిమ్మక్క(52) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. ఏలంగి గ్రామానికి రెండు సార్లు సర్పంచుగా ఎన్నికై గ్రామానికి వారు చేసిన సేవలు గుర్తిండిపోయేలా పనులు చేశారని గ్రామస్తులు తెలిపారు. వైఎస్‌ఆర్ సిపికి తీరని లోటని ఎంపిపి యు.పద్మ, మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కన్నెపల్లి రమేష్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్ లోకేష్, వైఎస్‌ఆర్ సర్పంచులు ఎంపిటిసిలు మెంబర్లు తెలిపారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు భర్త ఎంపిటిసి నెంబర్ తిమ్మప్ప ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

గాయడ్డ కార్యకర్తకు పరామర్శ

కొత్తచెరువు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :
మండల కేంద్రమై కొత్తచెరువులో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న వాల్మీకి శంకర్‌ను వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, ఆయన కుమారుడు చక్రధర్‌రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించి త్వరగా కోలుకోవాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకలు, కార్యకర్తలు వారి వెంట పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికులకు ఉచిత కంటి పరీక్షలు

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఏప్రిల్ 13, ప్రభాతవార్త
పుట్టపర్తి ఎపిఎస్‌ఆర్‌టిసి బస్ డిపో ఆవరణంలో ఆర్‌టిసి కార్మికులకు డా.అక్బర్ సూపర్‌స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వమించారు. ఆసుపత్రి సిబ్బంది షాజియా,రియాజ్ ఉద్దీన్‌లు 90 మంది కార్మికులకు, సిబ్బందికి, కుటుంబ సభ్యులకు ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఇనాయతుల్లా, ఎస్‌టిఐ పెద్దన్న, ఆర్‌టిసి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు, శోభారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కిరాని బళ్లారి కాంగ్రెస్ టికెట్

- అభ్యర్థుల వర్గాల్లో హైటెన్షన్

బళ్లారి కాంగ్రెస్ టికెట్ కోసమై వేచి చూస్తున్న అభ్యర్థులు వీరే

బళ్లారి, ఏప్రిల్13, ప్రభాతవార్త ;
బళ్లారి కాంగ్రెస్ టికెట్ ఎవరిని వరిస్తుందనే విషయమై రోజుకో ట్విస్ట్ జరుగుతుండడంతో టికెట్ ఆశిస్తున్న ఐదు మంది అభ్యర్థుల అనచరవర్గాల్లో హైటెన్షన్ మొదలయ్యింది. ఇప్పటికే ఢిల్లీలో ప్రత్యేకంగా బళ్లారి సిటీ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి ఇ ఎంపిక చేసే విషయమై హైకమాండ్ నేతలు తర్జనభర్జన పడుతున్నారు. కారణం ఈ ఐదు మంది ఉద్దండులే. తమకు అనుకూలమైన ఏఐసీసీ నేతలతో టికెట్ నాకు అంటూ నాకు ఇవ్వాలంటూ పట్టుబడుతుండడమే. బుధవారంనాడు బరిలో నారా భరత్‌రెడ్డి, జె.ఎస్.ఆంజనేయులు పేర్లు మాత్రమే పరిశీలనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా సమాచారం తెలిసినా 24 గంటలు గడిచిపోగానే మళ్లీ లిస్టు సంఖ్య ఐదుకు పెరిగింది. మాజీ ఎమ్మెల్యే అనిల్‌లాడ్ తనకు ఈసారి మళ్లీ టికెట్ ఇవ్వాలంటూ ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిసింది. అలాగే మాజీ మంత్రి ఎం.దివాకర్‌బాబు కూడా తనకు ఈసారి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. కేపీసీసీ అధ్యక్షుడు డి.కె.శివకుమార్ ద్వారా జె.ఎస్.ఆంజనేయులు, నారా భరత్‌రెడ్డిలు ఢిల్లీ హైకమాండ్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తాజా సమాచారం. నామినేషన్ల దాఖలుకు ఈనెల 20వ తేదీన చివరితేదీ సమీపిస్తుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటించకపోవడంతో టికెట్ ఆశిస్తున్న నాయకుల అనచరవర్గాల్లో, పార్టీ కార్యకర్తల్లో జరుగుతున్న ఆలస్యంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల ప్రక్రియలో బాధ్యతగా కార్యం నిర్వర్తించాలి

- జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి

ఎన్నికల విధులకు నియమించిన సెక్టార్ అధికారుల, సిబ్బంది శిక్షణా శిబిరంలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి

బళ్లారి, ఏప్రిల్13, ప్రభాతవార్త ;
ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పనితీరు అత్యంత ప్రముఖమైనది. వారు నిర్వర్తించే కర్తవ్యం, బాధ్యతను అత్యంత శ్రద్ధతో విధులు నిర్వహించాలని జిల్లాధికారి, జిల్లా ఎన్నికల అధికారి పవన్‌కుమార్‌మాలపాటి పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని బీడీఏఏ సభా భవనంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు, పోలింగ్ కేంద్రాల ఆర్వోలు, సిబ్బందికి విధానసభ ఎన్నికలు-2023కు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం పోలింగ్ యంత్రాల వినియోగం, వాటి పనితీరు విధానంపై నిర్వహించిన శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. సెక్టార్ అధికారులు బూత్‌లెవెల్ అధికారులతో నిరంతరం అందుబాటులో ఉండి పోలింగ్ సందర్భంలో తలెత్తే సాంకేతిక సమస్యలను అప్పటికప్పుడే సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్ గదుల సౌలభ్యం, విద్యుత్ సరఫరా, ర్యాంపు ఫ్యాన్‌లు ఉండేలా సౌలభ్యాలు కల్పించాలని తెలిపారు. ఈ శిక్షణాశిబిరంలో మాస్టర్‌గా వ్యవహరించిన శివలింగారెడ్డి, ఈవీఎం నోడల్ అధికారి విఠల్‌రాజు, ఈవీఎంలకు ట్యాగ్, సీల్ ఎలా వేయాలనే విషయమై శిబిరంలో ప్రయోగాత్మకంగా ప్రత్యక్ష ప్రదర్శన చేసి ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి చూపించారు. ఈ సందర్భంలో సహాయక ఎన్నికల అధికారి, ఏడీసీ మహ్మద్‌జుబేరా, జిల్లాధికారి కార్యాలయం ఎన్నికల సిబ్బందితో పాటు శిక్షణలో సుమారు 103 మంది సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

తొలిరోజు జిల్లాలో నామినేషన్ల జోరు....

- మూడు పార్టీల నుంచి నలుగురు, ఒకరు ఇండిపెండెంట్‌గా నామినేషన్ల సమర్పణ


నామినేషన్ పత్రాలను అందజేస్తున్న కేఆర్‌ఎస్ పార్టి అభ్యర్థి శ్రీనివాసరెడ్డి, ఎస్‌యూసీఐ అభ్యర్థి ఆర్.సోమశేఖర్‌గౌడలు

బళ్లారి, ఏప్రిల్13, ప్రభాతవార్త ;
కర్ణాటక విధానసభ సార్వత్రిక ఎన్నికలకు గురువారం నుంచి నామినేషన్‌ల దాఖలు ప్రక్రియ ప్రారంభం కాగా, బళ్లారి జిల్లాలో తొలి రోజు ఐదు మంది అభ్యర్థులు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ కోసం నామినేషన్లు దాఖలు చేశారు. గురువారంనాడు శిరుగుప్ప క్షేత్రం (ఎస్టీ) నుంచి ఇండిపెండెంట్‌గా ఎం.ఎస్.గాదిలింగప్ప, కళ్యాణరాజ్య ప్రగతిపార్టీ(కేఆర్‌పీపీ) అభ్యర్థిగా టి.ధరప్పనాయక్, అదే పార్టీ నుంచి హెచ్.సి.రాధలు నామినేషన్లు దాఖలు చేశారు. బళ్లారి సిటీ క్షేత్రం నుంచి కేఆర్‌ఎస్ (కర్ణాటక రాష్ట్రసమితి) పార్టీ నుంచి అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డి, ఎస్‌యూసీఐ (సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా) పార్టీ అభ్యర్థిగా ఆర్.సోమశేఖర్‌గౌడలు ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ దాఖలుకు ఈనెల 20వ తేదీన చివరితేదీ కాగా, 21న నామినేషన్ల పరిశీలన, 24న నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీగా ఉంటుందని జిల్లాధికారి, జిల్లా ఎన్నికల అధికారి పవన్‌కుమార్ మాలపాటి తెలిపారు.

రైలుకిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

హిందూపురం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
హిందూపురం రైల్వేస్టేషన్ పరిధిలోని కొట్నూరు రైల్వేగేటు సమీపంలో గుర్తుతెలియన వ్యక్తి రైలుకిందపడి మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతునికి దాదాపు 35 సంవత్సరాల వయసు వుండి చామనఛాయరంగు, ఒంటిపై తెల్లపంచ, ఎరుపురంగు డ్రాయర్ ధరించి వున్నాడు. మృతుని వివరాలు తెలిసిన వారు 9441238182కు సంప్రదించాలని రైల్వేపోలీసులు తెలిపారు.

మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

పుట్టెడు దుఖఃలోనూ పరీక్ష రాసిన విద్యార్థిని అంజలి

-బావిలో ఈతకు వెళ్లి ॥న మృతి చెందిన సోదరుడు

పుట్టెడు దుఖఃలో పరీక్ష రాస్తున్న విద్యార్థిని అంజలి

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
సోదరుడు మరణించిన పుట్టెడు దుఖంలోనూ పట్టణానికి చెందిన అంజలి అనే విద్యార్థిని గురువారం 10వ తరగతి సైన్సు పరీక్ష రాసింది. ఈనెల 11వ తేదీన అంజలి సోదరుడు 8వ తరగతి చదువుతున్న సాయి రాహుల్ పట్టణంలోని గవిమఠం ఆవరణంలోని బావిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. సోదరుడితో సరదాగా గడిపిన ప్రతి క్షణాన్ని గుర్తు చేసుకొంటూ రెండు రోజులుగా కంటిమీద కునుకు లేకుండా విలపిస్తున్న అంజలి గురువారం తల్లిదండ్రుల సూచనల మేరకు పట్టణంలోని స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్ష రాసింది. అంజలి పట్టణంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతోంది.

క్రైస్తవ కమ్యూనిటీహాల్, ఫాస్టర్లకు ఇంటిస్థలాలు ఇస్తాం

-వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి

-ఉరవకొండలో జరిగిన 5 మండలాల ఫాస్టర్ల సమావేశానికి హాజరు

ఫాస్టర్లతో వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
క్రైస్తవులకు కమ్యూనిటీహాల్ నిర్మించడంతో పాటు ఫాస్టర్లం దరికీ ఇంటిస్థలాలు మంజూరు చేయిస్తామని వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం పట్టణంలో గుడ్ షెఫర్డ్ చర్చిలో క్రీస్టు క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ 4వ సర్వసభ్య సమావేశం జరుగగా 5 మండలాల ఫాస్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఫాస్టర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చర్చీలు, ఇతరత్రా సమస్యలను ఫాస్టర్లు ఆయన దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని యువనేత వై.ప్రణయ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎల్.ఆరోగ్యనాధన్, ఉపాధ్యక్షులు యం.ఆనంద్, కార్యదర్శి కె.సుబ్రమణ్యం, సహాయ కార్యదర్శి యంఎస్.విక్రమ్, కోశాధికారి బి.సురేష్ ఇతర బాధ్యులు పాల్గొన్నారు.

సన్న, చిన్నకారు రైతులకు అండగా వైసీపీ ప్రభుత్వం

- వైఎస్సార్ జలకళ మోటార్ల పంపిణీలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


మోపిడిలో రైతులకు వైఎస్సార్ జలకళ మోటార్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : సన్న, చిన్నకారు రైతులకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటోందని వారికి ఉచితంగా బోర్లు తవ్వించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎంతో బృహత్తర సంకల్పంతో వైఎస్సార్ జలకళ పథకాన్ని అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో గురువారం వైఎస్సార్ జలకళ పథకం కింద మంజూరైన బోరుబావి మోటార్లు, పైపులు, స్టార్టర్ పెట్టెలను కోనాపురం, లత్తవరం, ఆమిద్యాల గ్రామాలకు చెందిన లబ్దిదారులైన రైతులు బొజ్జప్ప, ఓబన్న, పర్వతప్పలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ భూముల్లో బోరుబావులు ఏర్పాటు చేసుకొని పంటలు సాగు చేసుకోవాలనుకునే చిన్న, సన్నకారు రైతులకు జలకళ పథకం వరం లాంటిదన్నారు. ఈ పథకం ద్వారా బోరుబావి తవ్వకం మోదలు విద్యుల్ కనెక్షన్, మోటారు పంపు, పైపులు, స్టార్టర్ ఉచితంగా అందించడంతోపాటు రాయితీతో డ్రిప్ సౌకర్యం కల్పించబడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జలకళ పథకం టెక్నికల్ అసిస్టెంట్ ఇషాక్, గ్రామ సర్పంచ్ సిద్దప్ప, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఖరారైన ఫ్లష్ అవుట్ పాయిఖానా టెండర్

- రూ.2.75 లక్షలకు దక్కించుకున్న జె.సురేష్

టెండర్ బాక్సులు తెరిచి ఖరారు చేస్తున్న కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
పంచాయతీకు ప్రతిఫలమిచ్చు ఫ్లష్ అవుట్ పాయిఖానా నుండి 2023-24 సంవత్సరానికి గాను సుంకం వసూళు హక్కు కల్పించడానికిగాను గురువారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాల యంలో నిర్వహించిన సీల్డు టెండర్ ఎట్టకేలకు ఖరారైంది. పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో జరిగిన టెండర్లలో 22 మంది టెండర్లు దాఖలు చేయగా అందులో హెచ్చు పాటదారుడైన పట్టణానికి చెందిన జె.సురేష్ 2,75,000 రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. గత ఏడాది ఈ టెండర్ 2,45,000 రూపాయలకు ఖరారై ఉండగా ఈ ఏడాది 2,69,500 రూపాయలు టెండర్ ఆప్‌సెట్ ప్రైజ్‌గా నిర్ణయించారు. ఆప్‌సెట్ ప్రైజ్ కంటే కేవలం 5,500 రూపాయలు మాత్రమే పంచాయతీకు ఏ ఏడాది ఆదాయం పెరిగినట్లైంది. టెండర్ దక్కించుకున్న వ్యక్తి 15-04-2023 నుండి 31-03-2024 వరకు సుంకము వసూళు చేసుకోవచ్చని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ వివరించారు.

టెండర్‌లో పాల్గొన్న పాటదారులు

03ATP13_03ATP13.qxd 13-04-2023 PM 11:37 Page 1

ఎస్కేయూలో బిఇడి కళాశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవాలు

ఎస్కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఎస్కేయూలోని బిఈడి కళాశాలలో గురువారం అంబేద్కర్ జయంతిని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య లక్ష్మయ్య, విశిష్ట అతిథిగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య మురళీధర్ రావు హాజరయ్యారు. కుల సచివులు ఆచార్య లక్ష్మయ్య మాట్లాడుతూ.. అంబేద్కర్ సిద్ధాంతం లేదా అంబేద్కర్ ఇజం ఏంటంటే సమానత్వం. అందరూ సమానులే. హిందు, క్రైస్తవ, బౌద్ధ, ముస్లిం మత గ్రంథాలు కూడా అందరూ సమానమే అని చెబుతున్నాయి. ఇదే మాటను అంబేద్కర్ కూడా చెప్పారన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య మురళీధర్‌రావు మాట్లాడుతూ.. అంబేద్కర్ కుల ప్రాంత వర్గాలకు అతీతంగా గౌరవించుకోవాల్సిన వ్యక్తి అన్నారు. బిఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠాపురం సదాశివరెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితమే విద్యార్థులకు ఒక ఆదర్శం. వారు కష్టాలు ఎదురవుతున్న కొద్దీ ముందుకు ప్రయాణం చేసిన తీరు, అవమానాలు ఎదురైన ఎదురవుతున్న కొద్ది ఏ మాత్రం వెనుకంజ వేయకుండా వారు ముందుకే ప్రయాణం చేసినటువంటి తీరు మనందరికీ ఆదర్శం అన్నారు. కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ రాజే శ్వరి, డా.రాముడు మాట్లాడారు. కుల సచివులు ఆచార్య లక్ష్మయ్యని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య మురళీధర్ రావుని ఘనంగా సత్కరించారు. అలాగే ఇటీ వల అంబేద్కర్ రత్న పుర స్కారాన్ని పొందిన డీఈడీ కళాశాల ప్రిన్సి పాల్ నీలకం ఠాపురం సదా శివరెడ్డిని అందరూ సత్కరిం చారు. జాతీయ గీతంతో కార్యక్ర మాన్ని ముగించారు.

లక్ష్మయ్యను సన్మానిస్తున్న దృశ్యం

ప్రతి గడపకు పథకాలను అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డిదే

పామిడి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామ ధుసూదన్‌రెడ్డి భర్త, వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, రూరల్ సచివాలయ కన్వీనర్ ఎన్నారై కుమా ర్‌రెడ్డి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో బాగంగా గురు వారం మండల పరిదిలోని ఖాదర్‌పేట సచివాలయ పరిదిలోని ప్రతిఇంటికి వెళ్ళి జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ముద్రిం చిన ప్రభుత్వ బ్రోచర్లు, ముఖ్యమంత్రి సందేశ పత్రాలను అందజేసి స్టిక్కర్లను అతి కిస్తూ నాలుగేళ్ళలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత మహా త్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అను గుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచవాలయ వ్యవస్థను రూపొందించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని తెలియజేస్తూ ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్య ంగా ముందుకెళ్తున్న జగన్మోహ న్‌రె డ్డి అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూతనను అందిస్తూ మార్గ దర్శకులుగా మారారని అందు వల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరో సారి ముఖ్య మంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ గౌర ప్ప, నాయకులు జోజోడే కుమా ర్, హరినాథ్‌రెడ్డి, రామకృ ష్ణారెడ్డి, ఓబుళేసు, గృహసారధులు, వాలం టరీలు తదితరులు పాల్గొన్నారు.

.మహిళకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న వైసీపీ నాయకులు

బిసిల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం
- నారాలోకేష్ యుగళం పాదయాత్రతో టిడిపి శ్రేణుల్లో నూతనోత్సాహం
- టిడిపి సీనియర్ నేత కట్టకిందపల్లి రామాంజనేయులు

పామిడి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతోనే బిసిల అభ్యున్నతి సాధ్యమని ఆపార్టీ సీనియర్ నాయకులు, అఖిల భారత యాదవసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టకిందపల్లి రామాంజనేయులు పేర్కొన్నారు. యువగళం పాదయా త్రలో బాగంగా జిల్లా సరిహద్దులో నారాలోకేష్‌ను కలిసిన కట్టకిందపల్లి రామాంజనేయులు బిసిలకు సంక్షేమ పథకాల అమలు వారి అభ్యున్నతి జనాభా ప్రాతిపదికన యాదవులకు సీట్ల కేటాయింపు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో స్పందించిన నారాలోకేష్ పార్టీ అధికారాన్ని చేపట్టగానే యాదవుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ యాదవ కులస్థులను పార్లమెం ట్‌కు పంపిస్తామని, సబ్సీడి రుణాలు, గొర్రెల పెంపకానికి ప్యాకేజీ ద్వార ఇన్సూరెన్స్‌ను కల్పిస్తా మని, ప్రతిగ్రామంలో గొర్రెల పెంపకానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ జి.ఓను తీసుకొచ్చి యాదవుల అభ్యున్నతికి పాటు పడుతామని భరోసా కల్పించారని తెలిపారు. వైసీపీ పాలనకు ప్రజలు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని నారాలోకేష్ యు వగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండ టం, అధికారపార్టీ నాయకులు సైతం ఆయనను కలుస్తుండటమే అందకు నిదర్శనం అని తెలియజేశారు. భవిష్యత్తు టిడిపిదే అని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావటం తధ్యమని కట్టకిందపల్లి రామాంజనేయులు వెల్లడించారు.

పాదయాత్రలో నారాలోకేష్‌తో కట్టకిందపల్లి రామాంజనేయులు

ముగిసిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో నాలోకేష్ పాదయాత్ర

పాదయాత్ర చివరి రోజు యువనేత నారా లోకేష్‌ను కలిసిన ఉమ్మడి అనంతపురంజిల్లా టీడీపీ నేతల దృశ్యాలు

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించిన యువగళం పాదయాత్ర తాడిపత్రి నియోజకవర్గం యాడికి మండలంలో ముగిసింది. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జేసి ప్రభాకర్‌రెడ్డి, ఉన్నం హనుమంతరాయ చౌదరి, జెసి అస్మిత్‌రెడ్డి, టీడీపీ నాయకుడు ఉమా మహేశ్వర నాయుడు, సుబ్రహ్మణ్యం, మారుతినాయుడు తదితర నాయకులు తరలి వెళ్లి నారా లోకేష్‌కు వీడ్కోలు చెప్పి ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటనకు సాగనంపారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర సక్సెస్ అయ్యేందుకు సహకరించిన జిల్లా టీడీపీ నేతలను నారా లోకేష్ అభినందించినట్లు సమాచారం. గురువారం నారా లోకేష్ పర్యటనలో తాడిపత్రి టీడీపీ మున్సిపల్‌కౌన్సిలర్లుకూడా మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి నాయక త్వంలో నారా లోకేష్‌ని కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. వైసీపీ ప్రభుత్వం, నేతలు పెడుతున్న ఇబ్బందులను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు.

నారా లోకేష్‌కు స్వాగతం పలుకిని కర్నూలు జిల్లా టీడీపీ ప్రతినిధులు

నారాలోకేస్‌కు స్వాగతం పలుకుతున్న ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీనేతలు

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటన ముగించుకుని గురువారం యాడికి మండల సరిహద్దుల్లో కర్నూలు జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ నేతలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బిసి జనార్ధన్‌రెడ్డి, గౌరిచరిత్ర, కోట్ల సుజాతమ్మ, టిజి.భరత్ తదితర టిడిపి నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు.

రక్తదానం మహాపుణ్యకార్యం
- తహశీల్దార్ సునీతాబాయి, సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

పామిడి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రక్తదానం మహాపుణ్యకార్యం అని తహశీల్దార్ సునీతాబాయి, సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్, మహాత్మాజ్యోతీరావుపూలే, పాదర్‌పెర్రర్ జయంతోత్సవాలను పురస్కరించుకుని జనవిజ్ఞానవేధిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయటం ద్వార మరొకరికి పునర్జన్మను ప్రసాదించటం జరుగుతుందని అందువల్ల ప్రతిఒక్కరూ రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వాలని కోరారు. యువత, విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్తూ సమాజాభివృద్ధిని ఆకాంక్షిస్తూ సేవా కార్యక్రమాలకు పునరింకితం కావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిభిరంలో 50 మంది రక్తదానం చేయగా వారందరికీ ప్రశంశా పత్రాలను అందజేసిన తహశీల్దార్ సునీతాబాయి, సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ చాంద్‌బాషాలను జనవిజ్ఞానవేధిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల రెవె న్యూ ఇన్స్‌పెక్టర్ క్రాంతికుమార్, విఆర్ ఓలు శ్రీకాంత్‌రెడ్డి, ముత్యాలు, సునీతాబాయి, బాగ్యమ్మ, కళాశాల ప్రిన్సి ఫల్ సుబ్బరాయుడు, జనవిజ్ఞానవేధిక నా యకులు బంగారు శీన, ఓభిరెడ్డి, రక్తదా తల సంఘం అధ్యక్షులు ఫకృద్దీన్, రక్తదాతలు సమీర్, రాంచరణ్, సాయి, ప్రియ, లక్ష్మన్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న కళాశాల ప్రిన్సిఫల్ సుబ్బరాయుడు

తహశీల్దార్ సునీతాబాయిని సన్మానిస్తున్న దృశ్యం

వేరుశెనగ పంట కోత ప్రయోగాలు పర్యవేక్షణ చేసిన అధికారులు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో రైతులు వేచిన వేరుశెనగ పంట కోత ప్రయోగాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్ర నాయక్, మండల వ్యవసా యశాఖ అధికారి వెంకటేశ్వ రప్రసాద్ పర్యవేక్షణ చేశారు. గురువారం అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామంలో రైతు ఈశ్వ ర్‌రెడ్డి వేచిన వేరుశెనగ పంట దిగుబడిని ఐదు ఇంటు,ఐదు మీటర్లు ప్లాట్ సైజ్‌లో పరిశీలిం చగా 9.020 కిలో గ్రాములు దిగుబడి వచ్చిందని అదే విధంగా ఎకరాకు దాదాపుగా 8.72 క్వింటాలు దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కంది పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, విస్తరణ అధికారి మురళి,ఏఎస్ఓ కళ్యాణి,,విహెచ్ఎ హేమ, ఎంపిఈఓ అపర్ణ,రైతులు పాల్గొన్నారు.

పంట దిగుబడిని పరిశీలిస్తున్న జేడి చంద్రనాయక్, ఏఓ వెంకటేశ్వరప్రసాద్,

ఇఫ్తారు విందులో ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

నగరంలోని అరవింద్ నగర్ మసీదులో జరిగిన ఇఫ్తారు విందుకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి హాజరయ్యారు. తొలుత మసీదులో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం నేతలతో కలిసి ఇఫ్తారు విందులో పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీలను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, నగర మేయర్ మహ్మద్ వసీం, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్, కార్పోరేటర్ సాకే చంద్రతోపాటు పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

చిన్నారులతో ఎమ్మెల్యే అనంత

కార్పోరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు అరికట్టండి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు వి.జాన్సన్‌బాబు, కె.శివారెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సమావేశం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఈ.కుళ్లాయి స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా నిర్మాణ బాధ్యులు పి.నారాయణస్వామి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వి.జాన్సన్‌బాబు, కె.శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్సన్ బాబు శివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇంకా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పోరేట్ విద్యా సంస్థల యాజమాన్యులు విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమా టలుచెప్పి ఇప్పుడు చేర్చుకుంటూనే సీట్లు ఉంటాయి లేదంటే సీట్లు ఉండవు అని విద్యార్థుల తల్లిదండ్రులను భయ పెట్టి ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్నా రన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిని ఆలోచించి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రద్దు చేసి పాత పద్ధతిలోనే ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసి వాటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్పోరేట్ విద్యా సంస్థలపైన ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిచిరంజీవి, జిల్లా ఆఫీస్ బేరర్స్ రమణయ్య, హనుమంతు, కృష్ణ, రాజు, జిల్లా కార్యవర్గ సభ్య లు ఉమా మహేష్, వంశీ, వెంకట్ నాయక్, అంజి, వేణు, శాంతరాజ్, అఖిల్, ఆనంద్, వంశీ, సాయికిషన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఇన్‌స్టోస్ బహుమతులు బహుకరణ

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో గల శ్రీ చైతన్య విద్యార్థులు ఇన్‌స్టో (ఇంటర్నేషనల్ ట్యాలెంట్ సెర్చ్ ఒలింపైడ్) పరీక్షలలో విజయ ప్రభంజనం మారు మ్రోగింది. అనంతపురం జోన్‌లో కదిరి పాఠశాలలో విద్యార్థులు జాతీయ స్థాయిలో 2వ బహుమతి ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్‌ను 5వ తరగతికి చెందిన హరిప్రీత్‌రెడ్డి, 3వ బహుమతి ఫిన్‌గర్స్ ఎంటిఓ పోర్ట బుల్ స్టిక్కర్ 6వ తరగతికి చెందిన పి.రిషిత గెలుపొందారు. మిగిలిన 5, 6, 7వ తరగతికి విద్యార్థులు జామెట్రి బాక్స్, సర్టిఫికెట్స్, గోల్డ్ మెడల్స్, 3, 4వ తరగతి విద్యార్థులకు వ్యాక్యూమ్ ఫ్లాస్కులు, సర్టిఫికెట్స్, మెడల్స్, 1, 2వ తరగతి విద్యార్థులకు యువ ఆర్టికిట్స్, మెడల్స్, మొత్తంగా సెకం డ్-1, థర్డ్-01, స్పెషియల్ ప్రైజ్-7, కన్సోలేషన్-19, గోల్డ్ మెడల్- 73, గోల్డ్ అండ్ మెరిట్-47, మెరిట్-115 సాధించారు. ఈ సందర్భంగా ఎజిఎం సుబ్బారెడ్డి విద్యార్థులను అభినందించి వారితో ప్రసంగించి బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిత, డీన్ చిరంజీవి, ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు అమ్మాజాన్, తేజశ్విని, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ ఇంద్రజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బహుమతులను చూపుతున్న విద్యార్థులు

ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి ఇసుజు ఇండియా

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

బిఎస్-6 రెంవ దశ ప్రమాణాల కోసం ఉత్పత్తి శ్రేణిని ఆధునీకరించిన ఇసుజు మోటార్స్ ఇండియా నవీకరించిన ఉత్పత్తి శ్రేణి విడుదల చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఇసుజు ఇండియా అందుబాటులోకి వచ్చింది. మారుతున్న వ్యాపార అవసరాలను నగర వినియోగదారులు, మోటరింగ్ ప్రియుల అవసరాలను తీర్చనున్నాయి. భారతదేశంలో మొట్టమొదటి లైఫ్ స్టైల్ బ్యూటీలిటీ వాహనం ఇసుజు డి మ్యాక్స్ వి క్రాస్ పరిచయం చేయడం ద్వారా సృష్టించారు. ఇవి మా విజయగాథను మరింత ముందుకు తీసుకెళ్తామని, వైవిధ్యమైన ఉత్పత్తులతో ప్రతి ఒక్కరికీ ఒక ఇసుజు అనే భరోసా అందిస్తున్నామని సంస్థ ప్రతి నిధులు పేర్కొన్నారు.

భూసార పరీక్షల ద్వారా అనేక ఉపయోగాలు - మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ

శింగనమల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

భూసార పరీక్షల ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలు నేలకు అందించడం వల్ల పంట మంచి దిగుబడిని సాధించ వచ్చని మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ .పేర్కొన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని బండమీద పల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని పోతురాజు కాలువ, చక్రాయుపేట గ్రామాల్లో మట్టి నమూనా సేకరణ, మట్టి నమూనా పరీక్షలు నిర్వహించి, వ్యవసాయ సిబ్బందికి, గ్రామ రైతులకు అవగాహన కల్పించి 25 మంది రైతుల పొలాల్లో మట్టి నమూనాను సేకరించి పరిశీలన నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. మట్టి నమూనా సేకరణ అవగాహన తెలియజేస్తూ, మట్టి పరీక్షల్లో ఆమ్ల, క్షార సూచిక లవణాల స్థా యి, సేంద్రీయ కర్బనం, లభ్యబాస్పరం, లభ్య పొటాషియం మొదలైనవి ఏ నిష్పత్తిలో ఉన్నాయని తెలుసుకో వడం వల్ల నాటిన పైరుకు వయస్సును బట్టి, కాలాన్ని బట్టి అవసరమైన ఎరువులను సరైన పాలల్లో అందించ వచ్చన్నారు. ఈ పరీక్షల వల్ల ఆమ్లగుణం ఉన్న నేలలను సున్నంతో, క్షారగుణం ఉన్న నేలలను జిప్సమ్‌తో బాగు చేసుకోవచ్చు. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గాయో ఆ పోషకాలు మాత్రమే అందిం చ డం జరుగుతుం దన్నారు. దీని ద్వా రాపంటపై పెట్టే పెట్టుబడి తగ్గడమే కాక మంచి దిగుబడి వల్ల రైతు మంచి ఆదాయం పొందవచ్చాన్నారు. ఆర్‌కెవైవి అనే పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023-26 వరకు ఈ పథకం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది, చక్రా యుపేట, పోతురాజు కాలువ రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఏఓ చిన్నమ్మ

వేసవి శెలవుల్లో ఎండ తీవ్రత నుండి పిల్లలు జాగ్రత్త పడాలి

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో

వేసవి శెలవుల్లో ఎండ తీవ్రత నుండి పిల్లలు జాగ్రత్త పడాలి అని ఆర్ డి ఓ కేశవనాయుడు తెలిపారు. గురువారం ఆర్ డి ఓ కార్యాలయం నుండి ఆర్ డి ఓ కేశవనాయుడు మాట్లాడుతూ వేసవి శెలవుల్లో ఎండ తీవ్రత నుండి పిల్లలు జాగ్రత్త పడాలి అని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువ గా ఉన్నందున పిల్లలు ఎండలో ఆడుకోకుండా జాగ్రత్త పడాలి అని తెలిపారు. ఎండ తీవ్రత నుండి పిల్లలు జాగ్రత్త పడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కేశవనాయుడు, ఎ ఓ రాజేంద్ర, ఎ ఓ ఎస్ రాజేంద్ర, ఎ ఓ ఎస్ రాజేంద్ర, ఎ ఓ ఎస్

04ATP14_04ATP14.qxd 13-04-2023 PM 11:34 Page 1

వేదాలు వల్లిస్తున్న దయ్యాలుగా మారారు..!

- సద్విమర్శలు చేతకాక గ్లోబల్ ప్రచారం..! - తెదేపా నాయకులపై వైకాపా నాయకుల ఘాటు విమర్శలు

తాడిపత్రి, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః మూడు దశాబ్దాలకు పైగా యాడికి మండల అభివృద్ధిపై గాని, ఇక్కడి ప్రజల మనోభావాలపై గాని చిత్తశుద్ధి లేని జేసీ సోదరులను నెత్తిన పెట్టుకున్న యాడికి మండల తెదేపా నాయకులు వేదాలు వల్లిస్తున్న దయ్యాలుగా మారారని మండల వైకాపా నాయకులు ఘాటుగా విమర్శించారు. యాడికిలోని వైకాపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పలు విమర్శలు గుప్పించారు. మండల వైకాపా కన్వీనరు బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ కాలువకు నీరు వదిలితే ఎన్ని రోజులకు ఎంత దూరం ప్రవహిస్తాయో కూడా వారికి అవగాహన లేదని తెదేపా నాయకులను విమర్శించారు. ఇంకా నీటి ప్రవాహం చేరుకోని చోట కాలువలో కూర్చొని సాగునీరు రాలేదని విమర్శించడం, గతంలో 30 ఏళ్లకు పైగా యాడికి మండల సాగునీరు గురించి పట్టించుకోని నాయకులను విమర్శించడం మాని చిత్తశుద్ధితో మూడేళ్లుగా యాడికి కాలువకు, రాయచలచెరువు చెరువుకు సాగునీటిని వదిలి భూగర్భ జలాలు పెరిగేలా చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని విమర్శించడం మీ అవగాహనా రాహిత్యమేనని మండల వ్యాప్త రైతులు గ్రహిస్తున్నారని బొంబాయి రమేష్ నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల గురించి గొంతు చించుకుంటున్న మాజీ ఎంపీపీ రంగయ్య గత అయిదేళ్లలో ఎందుకు సాధించలేకపోయాడని, తమ నాయకులు 30 ఏళ్లు కళాశాల గురించి ఎందుకు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. ఆదర్శ పాఠశాల, కేజీబీవీల్లో మా ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యను ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్యను కొంతైనా చేరువ చేసిందని, త్వరలోనే కళాశాలకు తుదిరూపం ఇచ్చే దిశగా మా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు. వైకాపా నాయకులు బాలా రమేష్ బాబు మాట్లాడుతూ మూడేళ్లుగా యాడికి కాలువకు సాగునీరు వదలడంతో భూగర్భ జలాలు పెరిగి సమీప రైతులు మంచి పంట దిగుబడి సాధిస్తున్నారని, మండల వ్యాప్త రైతులను ఎవరిని అడిగినా ఈ విషయం చెబుతారని అన్నారు. ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేను విమర్శిస్తున్న తెదేపా నాయకుల అంతరాత్మకు కూడా ఈ విషయం తెలుసని ఆయన తెలిపారు. జడ్పీటీసీ మాజీ సభ్యులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కాలువకు వదిలిన నీరు చేరని చోటును ఎంచుకొని కూర్చొని మాధ్యమాల్లో పనిగట్టుకొని విమర్శించే తెదేపా నాయకులు తమ నాయకులు స్వార్థంతో చాగళ్లుకు నీటిని తీసుకొని పోవడానికి తవ్విన లింకు కాలువ వద్ద అప్పట్లో గాని, ఇప్పట్లో గాని ఎందుకు కూర్చొని నిరసన తెలపడం లేదని పేర్కొన్నారు. 35 ఏళ్లు సాగునీటి గురించి పట్టించుకోకపోయినా ఆ నాయకులను నెత్తిన పెట్టుకొని తిరుగుతున్న తీరును, మూడేళుగా సాగునీటిని వదులుతూ భూగర్భ జలాలు పెరిగేలా చేస్తున్న ఎమ్మెల్యే పెదారెడ్డిని విమర్శిస్తున్న మీ తీరును రైతులు గమనిస్తున్నారని ఆయన అన్నారు. యువగళం పాదయాత్రలో రెడ్డి సామాజిక వర్గంతో ఏర్పాటు చేసిన సమావేశంలో యాడికి మండలానికి చెందిన ఓ పెద్దరెడ్డి పోలీసు కేసుల గురించి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమేనని వెంకట్రామిరెడ్డి అన్నారు. అమాయకులను దళితులను ఉపయోగించుకుంటూ గత ప్రభుత్వ హయాంలో 16 మంది రెడ్డి కులస్థులపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించింది, మరో రెడ్డి కులస్థునిపై ఎస్సీలతో దాడిచేయించింది ఆ రెడ్డేననే విషయం మండల వ్యాప్త ప్రజలందరికీ తెలుసని ఆయన విమర్శించారు. వైకాపా నాయకులు భోగాతి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ యాడికి కాలువ అభివృద్ధి, వినియోగం, తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిందే గాని తెదేపా ప్రభుత్వంలో కాదని తెదేపా నాయకులు లోకేష్ గ్రహించాలని పేర్కొన్నారు. యాడికి మండల అభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఎవరికి ఉందో మండల ప్రజలకు తెలుసని, సొంత నిధులు వెచ్చించి యాడికి కాలువను అభివృద్ధి చేసి కాలువలకు, చెరువుకు, చెక్‌డ్యామ్‌లకు నీటిని విడుదల చేయిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డిని విమర్శించడం అంటే స్థానిక రైతులకు ద్రోహం చేయడమే అవుతుందని బ్రహ్మానందరెడ్డి అన్నారు. సహేతుక విమర్శలు చేస్తే సహిస్తామని, లేదంటే నిలదీస్తామని మా ఎమ్మెల్యే లోకేష్‌ను ఉద్దేశించి మాట్లాడితే.. కార్యకర్తలమైన మమ్మల్ని దాటి పోవాలంటూ మా ఎమ్మెల్యే మగతనం గురించి ఓ చోటా నాయకుడు మాట్లాడటం చూస్తుంటే గతంలో మా ఎమ్మెల్యే యాడికి పాత పోలీసు స్టేషన్ వద్ద పరుగులు పెట్టించిన సంఘటనను ఆ చోటా నాయకుడు మరచిపోయాడేమోనని ఇప్పుటు గుర్తు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కాసా చంద్రమోహన్, వెంకట నాయుడు, శివకేశవరెడ్డి, తలారి నాగేష్, జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైకాపా నాయకులు

వైసీపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలు మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 13 ప్రభాతవార్త,

వైసీపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమఫలాలు అందించిన ఘనత సీయం జగన్‌కే దక్కుతుందని స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు. జేఏసి కన్వినర్,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,మండల కన్వినర్ బసవరాజు అధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పిల్లలపల్లి,భైరసముద్రం,నాగిరెడ్డిపల్లి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ప్రజలదగ్గరకు వెళ్ళి గత ప్రభుత్వానికి వైసీపి ప్రభుత్వానికి గల తేడాలను ప్రజలకు వివరించారు ప్రజలకు అందిస్తున్న సంక్షేమఫలాలు చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు.ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని సంక్షేమఫలాలు తమ ఇంటికి అందలేదని అన్నావారికి కార్యకర్తలు, సచివాలయ కన్వినర్‌లు, వాలెంటీర్లు వెళ్ళి వారి కుటుంభంకు అందిన సంక్షేమఫలాల లీస్టును వారికి చూపించి జగనన్నే మా భవిష్యత్తు అన్నరీతిలో ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు అర్హులైనవారికి సంక్షేమఫలాలు అందుతున్నతీరును పరిశీలించి ప్రజలకు అర్హులైన వారికి అందేలే చేసే భాధ్యత ప్రతి ఒక్కరిపై వుందని కార్యకర్తలకు సూచించారు. చెప్పిన సమయానికి సంక్షేమ ఫలాలు ప్రజలు అందిస్తున్న జగన్‌కు ప్రతి ఒక్క రూ మద్దతుగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రంలో జడ్‌పిటీసి ప్రభావతి, జిల్లా ఏడిసీసి డైరెక్టర్ రామాంజినేయులు, పాలబండ్ల చంద్రశేకర్, సర్పంచ్‌లు,ఎంపి టీసీలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వినర్‌లు అదితరులు పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం దృశ్యం

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

- ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిని చేయడమే ప్రభుత్వ లక్ష్యం - గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్‌ను జగనన్న అభివృద్ధి చేస్తున్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. జగనన్న మా భవిష్యత్తు, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని పుట్టగుండపల్లి పంచాయతీ గుంతపల్లి గ్రామంలో సర్పంచు నరిసిరెడ్డి, ఎంపి టిసి ఓబులరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ గడపగడపకు వెళ్లి అక్కచెల్లెమ్మలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. గత నాలుగేళ్ల నుండి ప్రతి కుటుంబానికి అందిన లబ్దిని వివరిస్తూ జగనన్న పాదయాత్రలో ఇచ్చిన ప్రి హామీని అమలు చేస్తున్నారని 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. రాష్ట్రం విడిపోయి అప్పుల్లో వున్నా కూడా మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల మూర్తి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీ నంసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జెడ్‌పి కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడి ఒ రఘు నాథగుప్తా, ఎఒ మహబూబ్‌బాష, మాజీ ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, సర్పంచులు వాసుదేవనాయక్, సరోజానాగేనాయక్, ఉపసర్పంచులు రాజారెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి (సమర), లోకనాథ్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులతో యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

సీఎం జగన్ మోహన్‌రెడ్డి సమావేశం విజయవంతం చేద్దాం

- రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 17న నియోజకవర్గంలోని నార్పలకు రానున్నారని, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 17వ తేది నియోజకవర్గంలోని నార్పలకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని, ఉదయం 8 గంటల కళ్లా మండల పరిధజలోని అన్ని గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున నార్పల క్రాసింగ్‌కు చేరుకోవాలన్నారు. 10 గంటలకు బహిరంగ సభ ప్రారంభం అవుతుందన్నారు. కావున ఈ పర్యటను విజయ వంతం చేద్దామన్నారో. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపి పి యోగేశ్వరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పట్నం నగేష్, తరిమెల భాస్కర్‌రెడ్డి, సర్పంచు టి.రాజమోహన్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు ఎన్‌వి.నారాయణ, నూర్ మహ్మద్, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్ నాయక్, పరందామరెడ్డి, వెంకట రమణ, రంగస్వామి, గాండ్ల కార్పో రేషన్ డైరెక్టర్ నర్సయ్య, ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

హాజరైన వైసీపీ శ్రేణులు

బిజెపి నేతలతో మేయర్‌ను కలిసిన మార్వాడి వర్తకులు

- సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను తిరిగి తెప్పించాలని డిమాండ్ - అధికారులపై దుర్భాషలాడిన నేతలు - కమిషనర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని మేయర్ హామి

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను తిరిగి వెనక్కి తెప్పించాలంటూ బిజెపి నేతలతో నగరంలోని మార్వాడి వర్తకులు నగర మేయర్ మహమ్మద్ వసీంను కలిసి డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు ఫయాజ్ బాషా, లలిత్‌కుమార్‌లతో వర్తకులు దాదాపు 50 మంది గురువారం మేయర్ ఛాంబర్‌కు చేరుకుని అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్‌తో పాటు ఇతర వస్తువులను కూడా సీజ్ చేశారని ఆరోపించారు. ఈ నెల 11వ తేదీన రాజు రోడ్డులో రెండు షాపుల్లో దాదాపు 3 టన్నుల వరకు ప్లాస్టిక్‌ను సీజ్ చేసి 12వ తేదీన పొలూ్యషన్ కంట్రోల్ బోర్డుకు నగరపాలక సంస్థ అధికారులు అప్పగించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ తరుణంలోనే బిజెపి నేతలతో మార్వాడి వర్తకులు ఆందోళనకు దిగారు. దీంతో మేయర్ సంబంధిత అధికారులైన కార్యాలయ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ఆరోగ్య అధికారి గంగాధర్‌రెడ్డిలను ఛాంబర్‌లోకి పిలిపించడంతో బిజెపి నేతలు మరింత ఆవేశానికి లోనైయ్యారు. కమిషనర్‌ను పలిపిం చాలని మేయర్‌ను డిమాండ్ చేయగా సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో వున్నందున రాలేకపోతున్నట్లు మేయర్‌కు వివరించారు. దీంతో బాధితులు లక్షలాది రూపాయలు నష్టపోయారని వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని నాయకులు ఆవేనదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అధికారులు మార్వాడి వర్తకులపట్ల చులకన భావనతో ప్రవర్తించారంటూ వారి మనోభావాలు దెబ్బ తినేలా వ్యవహరించారని ఆక్రోశం వెలుబుచ్చారు. ఈ తరుణంలోనే అధికారుల పట్ల నానా దుర్భాషలాడిన దుస్థితి నెలకొంది. దీంతో అధికారులు సైతం తాము ఎవరినీ వ్యక్తిగతంగా అవమానించడం, కించపరచడంలేదని తెలిపారు. దీంతో వాదోపవాదనలు మిన్నండడంతో పాటు దుర్భాషలకు తిగుతున్న తరుణంలో మేయర్ జోక్యం చేసుకుని కమిషనర్‌తో మాట్లాడి తగు చర్యలు తసుకుంటామని ఆందోళనకారులకు హామి ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

మేయర్ ఛాంబర్‌లో బిజెపి నేతలతో ఆందోళన చేస్తున్న మార్వాడి వర్తకులు

కలెక్టర్‌ను కలసిన జిల్లా ఎస్‌పి

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి. మాధవ రెడ్డి అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబును మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భగా కలెక్టర్‌కు మొక్కను బహూకరించి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు మొక్కను బహూకరిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

- సామాన్యులకు పూర్తి స్థాయిలో పోలీసులు అందుబాటులో ఉండేలాచర్యలు - నూతన ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని నూతనంగా బాధ్యతలుచేపట్టిన ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పదవీ బాధ్యతలను స్వీకరించారు. తొలుత ఎస్‌పికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎస్‌పి ఛాంబర్ నందు వేదమంత్రోచ్చారణల మధ్య ఎస్.వి.మాధవ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారని, జిల్లాలోని సమస్యలపై పూర్తి అవగాహ చేసుకోవాల్సి ఉందన్నారు. సామాన్యులకు పూర్తి స్థాయిలో పోలీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల సహాయం తీసుకుంటామన్నారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ సిబ్బందిని సమన్వయం చేసుకొని ముందుకెళతామని, పోలీస్ సిబ్బంది వారి కుటుంబాల కోసం జిల్లాలో అమలౌతున్న సంక్షేమ కార్యక్రమాలకు తోడు మరికొన్ని నూతన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. అలాగే ప్రజా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణ ప్రసాద్, పెనుకండ ఎస్‌డిపిఓ హుసేన్ పీరా, కదిరి ఎస్‌డిపిఓ భవ్యకిషోర్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయకుమార్, సిఐలు, ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌పి

ఎస్‌పికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

చర్యలు తీసుకోకుంటే దశలవారీ ఆందోళన

- బిజెపి నేతలు అధికారుల పట్ల దుర్భాషలాడడం ఉద్యోగ, కార్మికులకు సిగ్గుచేటు - నేడు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తాం - రేపు ర్యాలీగా వెళ్లి ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం - ఉద్యోగ, కార్మిక, సచివాలయాల, ఎన్‌జిఓ సంఘాల నేతలు వెల్లడి - నల్లబ్యాడ్జీలతో నిరసన ర్యాలీ చేపట్టి కమిషనర్‌కు వినతిచేసిన నేతలు

అనంతపురం, ఏప్రిల్13 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ అధికారుల పట్ల నానా దుర్భాషలాడిన బిజెపి నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకుని విధులను సజావుగా నిర్వహించేలా చూడాలని ఉద్యోగ, కార్మిక, ఎన్‌జిఓ, సచివాలయాల ఉద్యోగుల సంఘం నేతలు నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేసుకుంటూ నగర కమిషనర్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం ఉదయం నగర మేయర్ ఛాంబర్‌లోకి బిజెపి నేతలతో మార్వాడి వర్తకులు సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను తిరిగి తెప్పించాలని, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారంటూ వినతి చేయడా నికి మేయర్ వసీంను కలిశారు. ఈ తరుణంలోనే అక్కడికి చేరుకున్న కార్యాలయ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ఆరోగ్య అధికారి డాక్టర్ గంగా ధర్‌రెడ్డిలను తమదైన శైలిలో నానా దుర్భాషలాడారని, బట్టలు ఊడదీసి కొడతామని, ఒక అబ్బకు, అమ్మకు పుట్టివుంటే నిజాయితీగా పనిచేస్తున్నారా.. అంటూ అధికారుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఉదయం జరిగిన సంఘటన పట్ల అధికారులు మనోభావాలు దెబ్బతినేలా వ్యవహిరిం చడాన్ని తెలుసుకున్న వివిధ సంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి సాయంత్రం నగర కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్లాస్టిక్ నిషేధానికి ఐక్యంగా తమదైన శైలిలో ప్రజల్లో, వర్తకుల్లో చైతన్యం తీసుకొస్తూ మందుకు సాగుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. ఇలాగైతే తాము విధులను నిర్వర్తిం చలేమని మా ఉద్యోగ భద్రతకు ముప్పువాటిల్లే విధంగా ప్రవర్తించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను డిమాండ్ చేశారు. దీనిపై దశలవారీగా ఆందోళన చేపడతామని అందులో భాగంగానే శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయం కూడలిలో వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి చేస్తామన్నారు. అప్పటికి చర్యలు లేకుంటే శనివారం ఉదయం ఉద్యోగ, కార్మిక, ఎన్‌జిఓ, సచివాలయాల సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. చర్యలు తీసుకునేవరకు తాము దశలవారీగా విధులను బహిష్కరించి ఆందోళన చేపడ తామని కమిషనర్ రమణారెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన కమిషనర్ తాము ప్రభుత్వ నిబంధనల మేరకు ప్లాస్టిక్ నిషేధానికి విధులు నిర్వర్తించా మని ఈ సంఘటన పట్ల చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల సంఘం నేతలు సతీష్‌కుమార్, విజయకుమార్, మురళి, సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు ఏటిఎం నాగరాజు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తిరుమలేష, ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు రాజేష్, నాయకులు రామ కృష్ణ, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మినారాయణ,వీరా, మల్లికార్జున, హనుమంతు, ఎన్జీఓల సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మున్సిపల్ కార్యాలయం నాల్గవతరగతి ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు నల్లబ్యాడ్జీలతో నిరనన వక్తం చేసి కమిషనర్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

స్టిక్కర్ వద్దంటే చితకబాదారు

- శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుకొండ వైసీపీ నాయకుల దాష్టికం

పెనుకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

జగనన్నే మా నమ్మకం.. జగనన్నే మా భరోసా స్టిక్కర్ తమ ఇంటికి అతికించవద్దని అడ్డు చెప్పినందుకు వైసీపీ నాయకులు గిరిజనులపై దాడి చేశారు. ఈ ఘటన పెనుకొండ మండలం కొండంపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. జగనన్నే మా నమ్మం పేరిట గ్రామంలో వైసీపీ నాయకులు ఇంటింటికీ స్టిక్కర్లు అతికించడానికి బుధవారం రాత్రి వెళ్లారు. ఈ నేపథ్యంలో గిరిజన శ్రీరామ్ నాయక్, అకిలి బాయ్ ఇంటి వద్దకు మాజీ సర్పంచు అంజే నాయక్ ఆధ్వర్యంలో బాబురెడ్డి, హనుమంతనాయక్ తదితరులు వెళ్లారు. ఈ సందర్భంగా తమ ఇంటికి స్టకర్ అతికించొద్దని దంపతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సంక్షేమ పథకాలు అందుతున్నందున జగనన్న స్టిక్కర్ ఉండాల్సిందేనంటూ వైసీపీ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గత ప్రభుత్వం హయాంలో వస్తున్న రూ.3వేల పెన్షన్‌ను రూ.5వేలు చేస్తామని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ తమకు హామీ ఇచ్చారని, ఇంత వరకు అమలు చేయలేదని ఇప్పుడు స్టిక్కర్ ఎలా అతికిస్తారని వారిని ప్రశ్నించారు. ఆగ్రహంతో ఊగిపోయిన వైసీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ క్రమంలో శ్రీరామ్‌నాయక్, అచ్చాబాయి, వారి కుమార్తెపై సుమలత భాయ్ (దివ్యాంగురాలు)పై వైసీపీ నాయకులు దాడి చేశారు. తమను అసభ్యకరంగా దూషిం చారని, దుస్తులు చించేసి బంగారు చైన్ లాక్కెళ్లారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచు శ్రీనివాసులు బాధితుల కు అండగా నిలిచారు. అనంతరం గురువారం పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఎస్సై రమేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సైతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా జగన్ అన్న మా భవిష్యత్తు కార్యక్రవానికి శ్రీకారం చుట్టారని, ఇంటింటికీ తిరిగి స్వచ్ఛందంగా ఇంటి యజమాని ఒప్పుకుంటే స్టిక్కర్ అంటించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. రాత్రి సమయంలో ఇంటింటికీ తిరుగుతూ భయపెట్టి స్టిక్కర్లు అంటించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఒప్పుకోకపోతే దాడులు చేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో కులాలపై చిచ్చుపెట్టి ఘర్షణలకు పాల్పడేలా చేస్తున్నారన్నారు. విచారణ చేసి కేసు నమోదు చేస్తానని వారికి ఎస్సై తెలిపారు.

వైకాపా నాయకుల పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బాధితులు

అటు ఎంఎల్‌సి..ఇటు వైస్‌చైర్మన్ - ఒకేవార్డులో పోటాపోటీగా కార్యక్రమాలు

హిందూపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గురువారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 14వవార్డులో హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎంఎల్‌సి ఇక్బాల్ ఒకవైపు, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి మరోవైపు పోటాపోటీగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఒకే వార్డులో ఒకే సమయంలో వేర్వేరుగా స్థానిక కౌన్సిలర్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, తదితరులు టీచర్స్ కాలనీలో కార్యక్రమాన్ని నిర్వహించగా ఇదే వార్డు పరిధిలోని పోచంపల్లిలో ఎంఎల్‌సి మహమ్మద్ ఇక్బాల్, మున్సిపల్‌వైర్‌పర్సన్ ఇంద్రజ, తదితరులు ఒకే కార్యక్రమం వేర్వేరుగా నిర్వహించడం విశేషం